కాంగ్రెస్ సంస్థ జననవృత్తాంతం



కాంగ్రెస్ మూలపురుషులలో ఒకడు ఎ. బి. హ్యూమ్



ప్రథమ అధ్యక్షుడు డబ్లియు, సి. బెనర్జీ

[భారత జాతీయోద్యమ, ఆరంభ చరిత్ర అని శ్రీశివరావుగారు వ్రాసిన ఒక చిన్న గ్రంథములోని ఆఖరు అధ్యాయం ఇది. 1885 వ సంవత్సరమున ఏ లక్ష్యసాధనకు కాంగ్రెసు మహాసభ ఏర్పడినదో, ఆ లక్ష్యములు దాదాపు ఈ రోజున సిద్ధించినవి. ఈ సమయమున కాంగ్రెసు మహాసభ జననవృత్తాంతమును, జ్ఞప్తికి తెచ్చుకొనుట యవసరము. భారతీయులు నేడు స్వాతంత్ర్య సౌధ సింహద్వారమును చేరినారని గాంధీజీ, ఆజాద్, నెహ్రూ ప్రభృతులు ప్రకటించిరి. మహాసభ స్థాపకులు ఈ సంస్థ ఇంతగ బలపడి, తామాశించినదానికంటె ఎక్కువ ప్రయోజనముల సాధించగలదని ఊహించిరో లేదో, కాని, బ్రిటిష్ ఐ. సి. యస్. ఉద్యోగి ప్రోద్బలముపై ఏర్పడిన సంస్థ ఆ ఉద్యోగుల అధికారములకే గాక అసలు పదవులకుకూడ భరతవాక్యము చదివినది]

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ జననవృత్తాంతం

[శ్రీ దిగవల్లి వెంకట శివరావు]

కాంగ్రెసు జాతీయ మహాసభ స్థాపించబడిన సందర్భములను గూర్చి సి. యఫ్. ఆండ్రూస్, గిరిజామూర్తి గార్లు కాంగ్రెస్ చరిత్రలో చక్కగా వివరించినారు. అలెన్ ఆక్టేవియన్ హ్యూమ్‌గారే కాంగ్రెసు మహాసభకు మూలపురుషుడనియు, ఒక జాతీయనిధితో జాతీయమహాసభను స్థాపించు భావము మొట్టమొదట కలకత్తాలోని కొందరు యువకులలో కలిగినదనియు తమ జ్ఞాపకమని మొదటి కాంగ్రెసు సమావేశమునకు హాజరైన వారిలో బ్రతికియున్న సర్ దిన్షావాచా గారు చెప్పియున్నారు.

హ్యూమ్‌గారు భారతీయుల పట్ల సానుభూతి గల ఐ. సి. యస్. ఉద్యోగి. ఉద్యోగమునుండి విరమించిన తరువాత కూడా భారతదేశ ప్రజల క్షేమలాభముల నిమిత్తము కృషి చేసినాడు. ఇంగ్లాండులో ప్రచారము చేయుటయే గాక, భారతదేశమునకు రాజప్రతినిధియైన డఫ్రిన్ గారితో కూడా సంభాషించినాడు. భారతదేశమును గురించి ఇంగ్లాండులో ఆందోళన చేయుట కన్న భారతదేశములోనే ప్రచారము చేయుట మంచిదని డఫ్రిన్ గారు సెలవిచ్చినారనియు, అంతట భారతదేశములోని వివిధ ప్రాంతముల రాజకీయ నాయకులను హ్యూమ్‌గారు ప్రోత్సహించి కాంగ్రెసు మహాసభను స్థాపించినాడనియు మొదటి కాంగ్రెసుకు హాజరయిన వారిలోనే ఇంకొకరైన సుందరరామన్ గారు చెప్పినారు.

1883 నాటికే అఖిలభారత జాతీయ మహాసభను స్థాపించు ఉద్దేశ్యము దేశములో వ్యాపించియుండినది. ఇండియను అసోసియేషను ఐ.సి.ఎస్. విషయమై దేశమంతటను ఆందోళన జరిపినందువల్లను, సురేంద్రనాథ్ బెనర్జీగారి పర్యటనము వల్లను అఖిలభారత జాతీయ భావము బలపడినది. దక్షిణ హిందూదేశములో మదరాసు మహాజనసభయును, పూనా సార్వజనిక సభయును అఖిలభారత జాతీయరాజకీయాందోళనకు దోహదము చేసినవి.

చెన్నపట్నములో 1883వ సంవత్సరము డిశంబరు నెలలో దివ్యజ్ఞాన సమాజము వారి వార్షికసభ జరిగినతరువాత చెన్నపట్నములోని దివ్యజ్ఞాన పక్షములలో ప్రముఖులైన దివాన్‌బహద్దరు రఘునాథరావుగారు భారతదేశ పరిపాలనా విధానములను సంస్కరించి దేశాభివృద్ధికి స్వపరిపాలనకు దారితీయుటకొక రాజకీయోద్యమమును నడపగలందులకు దేశములోని రాజకీయ నాయకులను ఒక్కచోటికి చేర్చు మార్గము నాలోచింప గలందులకు ఆ దివ్యజ్ఞానసభకు హాజరైన ప్రముఖుల సభ నొకదానిని సమావేశపరచినారు. ఈ సంగతిని అనిబీసెంటుగారు 'హౌ ఇండియా వ్రాట్ ఫర్ ఫ్రీడం' అనే గ్రంథములో చెప్పియున్నారు.

1875లో జరిగిన ఢిల్లీ దర్బారువల్లను దక్షిణ హిందూదేశములో మైసూరుసంస్థానములో 1881లో స్థాపించబడిన ప్రతినిధుల సభవల్లను రాజకీయాభివృద్ధిని గూర్చిన భావములు చెన్నపట్నపు నాయకులలో వ్యాపించియున్నవనుటకు సందేహము లేదు. కాంగ్రెసు మహాసభను స్థాపించుటకు తానొక్కడనే మూలకారకుడను గాననియు, భారతదేశములో పుట్టి పెరిగిన విద్యాధికులైన దేశీయులలో కొంతమంది భారతదేశ క్షేమలాభముల కొరకు పాటుపడుటకు కొంతకాలము క్రిందట సంఘముగా యేర్పడిరి. దాని ఫలితమే కాంగ్రెస్ మహాసభ యనియు హ్యూమ్‌గారు 1885వ సం|| ఏప్రిలు 30వ తేదీన అలహాబాదులో నొక బహిరంగసభలో చెప్పియున్నారు.

నిజమునకు అఖిలభారత జాతీయమహాసభను స్థాపించుట యుక్తమను భావము 1885కి పూర్వము కొంతకాలమునుండియు భారతదేశములో రాజకీయ పరిజ్ఞానముగల వారిలో బాగుగా వ్యాపించియుండెను. కలకత్తా దగ్గర కృష్ణఘరులో నుండిన తారాపద బెనర్జీయను వంగదేశపు గ్రాడ్యువాడి యొకడు కలకత్తాలోని "ఇండియన్ మిర్రర్" అను పత్రికలో 1883వ సంవత్సరము జూలై 4వ తేదీన ఒక బహిరంగ లేఖలో నీ విషయమును గురించి చర్చించినాడు. "మొట్టమొదట దేశములో వివిధ ప్రాంతములలో నుండు పెద్ద మనుష్యులను ఆహ్వానించి కలకత్తాలో నొక బహిరంగ సభను సాధ్యమైనంత త్వరలో సమావేశపరచవలెను. అధిక సంఖ్యాకుల అనుమతితో ఎన్నుకొనబడిన వివిధ ప్రాంతముల ప్రతినిధులు గల సాధారణ సంఘసభ (General Committee) ఒకటి ఏర్పడవలెను." అని వ్రాసినాడు. తరువాత ఇంకను స్పష్టముగా ఈ క్రింది ఉద్దేశ్యములతో ఒక కార్యనిర్వాహక సంఘమును ఒక నిధిని స్థాపించవలెనని వ్రాసినాడు:—

(1) భారతదేశమును గురించిన నిజమైన స్థితులను అక్కడి పరిపాలకులకు నివేదింప గలందులకును, భారతదేశమునకు సంబంధించిన విషయములను గురించి ఆందోళన చేయుటకు స్థిరమైన ప్రతినిధిని ఇంగ్లాండులో నుంచవలెను.

(2) భారతదేశ ప్రజలకు రాజకీయ పరిజ్ఞానము కలిగించుటకు అవసరములైన విధానములు అవలంబించుటకును ఇందు కొరకు రాజకీయ ప్రచారకులను నియమించుట-ఈ రాజకీయ ప్రచారక వర్గము వారు అవసరమైన ప్రజాసంఘములను దుకాణదారుల సంఘములను స్థాపించవలెను.

(3) ప్రత్యక్షోపయుక్తములగల గొప్ప యంత్రములను నిర్మించిన వారికి గొప్ప గ్రంథకర్తలకు ప్రతియేటను బహుమానములు, యోగ్యతా పత్రికలు పతకములు బహుమతులిచ్చి జాతీయ వాణిజ్య పరిశ్రమలను ప్రోత్సహించుట.

([illegible] పేజీ చూడుడు)

(4) భారతదేశములోని వివిధ మతముల వారిలో సుహృద్భావము పెంపొందించుటకు తగు ప్రయత్నములు చేయుట.

ఈ బహిరంగ లేఖను ఇంకా ఆ కాలము నాటి రచనలు ఉపన్యాసములను, చదివిన ఎడల అఖిలభారత జాతీయ సంస్థ నిర్మాణమున ఆ రోజులలో గల ఉత్సుకత తెలియగలదు. తారాపద బెనర్జీ గారి అభిప్రాయములను ఇండియన్ అసోసియేషను వారు హర్షించినారనియు, సురేంద్రనాథ బెనర్జీ గారి నిర్బంధమువల్ల జాతీయనిధిని జాతీయ మహాసభను స్థాపించుటకు తగినతరుణము వచ్చినదని దేశీయసోదరులలో చాలామందికి తెలిసే తనకును తోచినదనియు తారాపద బెనర్జీగారు ఇండియన్ మిర్రర్ లో ఇంకొక ఉత్తరమునందు వ్రాసినారు. భారతదేశానికి నిజమైన కష్టములు కొన్ని ఉన్నవను సంగతిని మన మంగీకరించిన యెడల వానిని తొలగించుటకొక జాతీయనిధిని జాతీయమహాసభను స్థాపించి తీరవలెనని రూఢియై తీరునని ఆ ఉత్తరమును ముగించినాడు.

కాంగ్రెసు మహాసభ స్థాపింపక పూర్వం చాలాకాలము క్రిందటనే 1883వ సంవత్సరము మే నెలలో తాను సూచించిన ఆశయముల ప్రకారము మీ కాంగ్రెసు ఉద్యమము నడపబడుచున్నదా యని తరువాత కొంత కాలమునకు ఒక మిత్రుడు బెనర్జీ గారిని ప్రశ్నింపగా జాతీయనిధి జాతీయ మహాసభ ప్రకృతి పురుషులవలె విడదీయరానివనియు, అందువల్ల జాతీయనిధి లేని జాతీయ మహాసభ పరికరములు లేని ఇంజనీరువంటిదనియు జవాబు చెప్పినాడు.

కలకత్తాలో జరిగిన ప్రదర్శనము సందర్భములో దేశములోని నానా ప్రాంతములనుంచి, వచ్చిన గొప్పవారినన్న అవకాశము చూచుకొని 1883లో ఒక "నేషనల్ కాన్ఫరెన్స్" (జాతీయ మహాసభ) జరిపినారు. మరుసటి సంవత్సరము మరి కొంత క్రమపద్ధతితో నొక జాతీయ మహాసభను సమావేశపరచినారు. బొంబాయి వారు దేశములోని నలుప్రక్కలనున్న గొప్పవారిని సమావేశపరుపగలిగినారు. ఈ సమావేశమును వారు జాతీయ కాంగ్రెసు మహాసభ యన్నారు అని తారాపద బెనర్జీ గారు వ్రాసినారు.

ఈ దేశమునందు 1883 నాటికే అఖిలభారత జాతీయ కాంగ్రెసు మహాసభ స్థాపనవిషయమైన ఆలోచనలు వ్యాపించియున్నను, దానినొక దారికి తీసికొనివచ్చి మొదటి కాంగ్రెసు మహాసభను సమావేశపరచిన గొప్పకృషిని హ్యూమ్‌గారే నిర్వహించినారు. హ్యూముగారి తోడ్పాటు లేకపోయినచో కాంగ్రెసు సభకు భారతదేశ రాజప్రతినిధి మొదలుకొని ఐ.సి.ఎస్. వర్గమువారి వరకును గల అధికారుల సానుభూతి కలిగి [illegible]

హ్యూముగారు భారతీయుల పట్ల సానుభూతిగల ఐ. సి. యస్. ఉద్యోగి. ఉద్యోగమునుండి విరమించిన తరువాత కూడా భారతదేశ ప్రజల క్షేమ లాభముల నిమిత్తము కృషి చేసినవాడు ఇంగ్లాండులో ప్రచారము చేయుటయే గాక, భారతదేశమునకు రాజప్రతినిధియైన డఫ్రిన్ గారితో కూడా సంభాషించినాడు. భారతదేశమును గురించి ఇంగ్లాండులో ఆందోళన చేయుట కన్న భారతదేశములోనే ప్రచారము చేయుట మంచిదని డఫ్రిన్ గారు సెలవిచ్చినారనియు, అంతట భారతదేశములోని వివిధ ప్రాంతముల రాజకీయ నాయకులను హ్యూముగారు ప్రోత్సహించి కాంగ్రెసు మహాసభను స్థాపించినాడనియు మొదటి కాంగ్రెసుకు హాజరయిన వారిలోనే ఇంకొకరైన సుందరరామన్ గారు చెప్పినారు.

1883 నాటికే అఖిలభారత జాతీయ మహాసభను స్థాపించు ఉద్దేశ్యము దేశములో వ్యాపించి యుండినది. ఇండియను అసోషియేషను ఐ.సి.ఎస్. విషయమై దేశమంతటను ఆందోళన జరిపినందువల్లను, సురేంద్రనాథ్ బెనర్జీగారి పర్యటనము వల్లను అఖిలభారత జాతీయ భావము బలపడినది. దక్షిణ హిందూదేశములో మదరాసు మహాజన సభయును, పూనా సార్వజనిక సభయును అఖిలభారత జాతీయరాజకీయాందోళనకు దోహదము చేసినవి.

చెన్నపట్నములో 1883వ సంవత్సరము డిశంబరు నెలలో దివ్యజ్ఞాన సమాజము వారి వార్షికసభ జరిగిన తరువాత చెన్నపట్నములోని దివ్యజ్ఞాన సభ్యులలో ప్రముఖులైన దివాను బహద్దరు రఘునాథరావుగారు భారతదేశ పరిపాలనా విధానములను సంస్కరించి దేశాభివృద్ధికి స్వపరిపాలనకు దారితీయుటకొక రాజకీయోద్యమమును నడపగలందులకు దేశములోని రాజకీయ నాయకులను ఒక్కచోటికి చేర్చు మార్గము నాలోచింప గలందులకు ఆ దివ్యజ్ఞానసభకు హాజరైన ప్రముఖుల సభ నొకదానిని సమావేశపరచినారు. ఈ సంగతిని అనిబీసెంటుగారు 'హౌ ఇండియా వ్రాట్ ఫర్ ఫ్రీడం' అనే గ్రంథములో చెప్పియున్నారు.

[illegible] తమ కాంగ్రెస్ మహాసభ యనియు హ్యూముగారు 1885వ సం॥ ఏప్రిలు 30వ తేదీన అలహాబాదులో నొక బహిరంగసభలో చెప్పియున్నారు.

నిజమునకు అఖిలభారత జాతీయమహాసభను స్థాపించుట యుక్తమను భావము 1885కి పూర్వము కొంతకాలమునుండియు భారతదేశములో రాజకీయ పరిజ్ఞానముగల వారిలో బాగుగా వ్యాపించియుండెను. కలకత్తా దగ్గర కృష్ణనగరులో నుండిన తారాపద బెనర్జీయను వంగదేశపు న్యాయవాది యొకడు కలకత్తాలోని "ఇండియన్ మిర్రర్" అను పత్రికలో 1883వ సంవత్సరము జూలై 4వ తేదీన ఒక బహిరంగ లేఖలో నీ విషయమును గురించి చర్చించినాడు. "మొట్టమొదట దేశములో వివిధ ప్రాంతములలో నుండు పెద్ద మనుష్యులను ఆహ్వానించి కలకత్తాలో నొక బహిరంగ సభను సాధ్యమైనంత త్వరలో సమావేశపరచవలెను. అధిక సంఖ్యాకుల అనుమతితో ఎన్నుకొనబడిన వివిధ ప్రాంతముల ప్రతినిధులు గల సాధారణ సంఘసభ (General Committee) ఒకటి ఏర్పడవలెను." అని వ్రాసినాడు. తరువాత ఇంకను స్పష్టముగా ఈ క్రింది ఉద్దేశ్యములతో ఒక కార్యనిర్వాహక సంఘమును ఒక నిధిని స్థాపించవలెనని వ్రాసినాడు:—

(1) భారతదేశమును గురించిన నిజమైన స్థితిగతులను అక్కడి పరిపాలకులకు నివేదింప గలందులకును, భారతదేశమునకు సంబంధించిన విషయములను గురించి ఆందోళన చేయుటకు స్థిరమైన ప్రతినిధిని ఇంగ్లాండులో నుంచవలెను.

(2) భారతదేశ ప్రజలకు రాజకీయ పరిజ్ఞానము కలిగించుటకు అవసరమైన విధానములు అవలంబించుటకును ఇందు కొరకు రాజకీయ ప్రచారకులను నియమించుట-ఈ రాజకీయ ప్రచారక వర్గము వారు అవసరమైన ప్రజాసంఘములను దుకాణదారుల సంఘములను స్థాపించవలెను.

(3) ప్రత్యేక ప్రయుక్తముగల గొప్ప యంత్రములను నిర్మించిన వారికి గొప్ప గ్రంథకర్తలకు ప్రతియేటను బహుమాన

(6వ పేజి చూడుడు)

స్థాపించినాడనియు, సురేంద్రనాథ బెనర్జీ గారి వ్యాసములో జాతీయనిధి జాతీయ మహాసభను స్థాపించుటకు తగినంత సమయము వచ్చినదని దేశీయ పౌరులలో చాలామందికి తెలిసే తనకు తోచినదనియు తారాపద బెనర్జీగారు ఇండియన్ మిర్రర్ లో ఇంకొక ఉత్తరమునందు వ్రాసినారు. భారతదేశానికి నిజమైన కష్టములు కొన్ని ఉన్నవను సంగతిని మన మంగీకరించిన యెడల వానిని తొలగించుటకొక జాతీయ నిధిని జాతీయ మహాసభను స్థాపించి తీరవలెనని దృఢమైన తీర్మానమని ఆ ఉత్తరమును ముగించినాడు.

కాంగ్రెసు మహాసభ స్థాపింపక పూర్వం చాలాకాలము క్రిందటనే 1883వ సంవత్సరము మే నెలలో తాను సూచించిన ఆశయముల ప్రకారం మా కాంగ్రెసు ఉద్యమము నడపబడుచున్నదా యని తరువాత కొంత కాలమునకు ఒక మిత్రుడు బెనర్జీ గారిని ప్రశ్నింపగా జాతీయనిధి జాతీయ మహాసభ ప్రకృతి పురుషులవలె విడదీయరాని వనియు, అందువల్ల జాతీయనిధి లేని జాతీయ మహాసభ పరికరములు లేని ఇంజనీరువంటి దనియు జవాబు చెప్పినాడు.

కలకత్తాలో జరిగిన ప్రదర్శనము సందర్భములో దేశములోని నానా ప్రాంతములనుంచి వచ్చిన గొప్పవారిన్న అవకాశము చూచుకొని 1883లో ఒక "నేషనల్ కాన్ఫరెన్స్" (జాతీయ మహాసభ) జరిపినారు. మరుసటి సంవత్సరము మరి కొంత క్రమపద్ధతితో నొక జాతీయ మహాసభను సమావేశపరచినారు. బొంబాయి వారు దేశములోని నలుప్రక్కల నున్న గొప్పవారిని సమావేశపరుపగలిగినారు. ఈ సమావేశమును వారు జాతీయ కాంగ్రెసు మహాసభ యన్నారు అని తారాపద బెనర్జీ గారు వ్రాసినారు.

ఈ దేశమునందు 1883 నాటికే అఖిల భారత జాతీయ కాంగ్రెసు మహాసభ స్థాపనవిషయమైన ఆలోచనలు వ్యాపించి యున్నను, దానినొక దారికి తీసికొనివచ్చి మొదటి కాంగ్రెసు మహాసభను సమావేశపరచిన గొప్పకృషి హ్యూముగారే నిర్వహించినారు. హ్యూముగారి తోడ్పాటు లేకపోయినచో కాంగ్రెసు సభకు భారతదేశ రాజప్రతినిధి మొదలుకొని ఐ.సి.ఎస్. వర్గమువారి వరకును గల అధికారుల సానుభూతి కలిగియుండెడిది కాదు. వారి సంస్థను

మొదటిలోనే త్రుంచివేసి యుండెడివారని గోఖలేగారే ఒకసారి సెలవిచ్చినారు. ఇది నిజము. కాంగ్రెసు మహాసభకు తరువాత నాయకులైన ప్రముఖులను పసిపట్టి రంగస్థలము మీదికి తెచ్చి నిలిపినది హ్యూమ్‌గారే. అవసరమైనదానికన్న ఎక్కువగా ముందుకువచ్చి హ్యూమ్‌గారు ప్రాముఖ్యత వహించలేదు. అన్నిటికన్నను హ్యూమ్‌గారు చేసిన ముఖ్యసేవ ఒకటి యున్నది. ఆ సమయములో భారతదేశములో మరల విప్లవ పరిస్థితులు ఏర్పడిన సంగతిని గమనించి కేవలము నిరాశవల్ల పూర్వము 1857 లో వలెనే మరల రక్తపాతముతోడి తిరుగుబాటు రాకుండునట్లు సకల విధములైన ప్రయత్నములను హ్యూమ్‌గారు చేసిరి. హ్యూమ్‌గారికి తను ఉద్యోగములో నుండగా భారతదేశములో నిగ్రామములందు తీవ్రమైన అసంతృప్తి అశాంతి ప్రబలియున్నట్లును కొన్నిచోట్ల కుట్రలు రహస్యసంఘములు కూడా ఏర్పడియున్నట్లును [illegible] పోలీసుశాఖవారి నివేదికలవల్ల తెలియవచ్చినది. రాజప్రతినిధియైన లిట్టను యొక్క నిరంకుశ పరిపాలనము చివరకాలమున భారతదేశములోని చాలా ప్రాంతముల వ్యవసాయజనము చాలా యిక్కట్టులుపడి ఒక కర్షక విప్లవము జరుగు పరిస్థితి ఏర్పడియుండెను. బొంబయి రాజధానిలో అల్లరులు ప్రారంభమైనవి. కాంగ్రెసు మహాసభ స్థాపించబడిన సంవత్సరమునకు పూర్వము కొన్ని సంవత్సరములిట్లు భారతదేశ పరిస్థితులు చాలా క్లిష్టముగాను భయానకముగాను ఉండెను. అయితే 1857 లో వలెనే ఇప్పుడుకూడా ఈ పరిస్థితులను తక్కిన ఇంగ్లీషు అధికారులు గమనించలేదు. హ్యూమ్‌గారు మాత్రము బాగా గ్రహించినారు. దీనినిగురించి భారతకేంద్ర ప్రభుత్వమువారితో చెప్పినప్పటికి వారు ప్రజల బాధలను తీర్చువారుకారని ఆయనకు తెలియును. ఏలనగా అధికారవర్గమువారు కేవలము తమ అధికారబలమును చూచుకొని ధైర్యముగా నుందురే గాని ప్రజాభిప్రాయమును గమనించి దానికనుగుణముగా వర్తింపరు. హ్యూమ్‌గారీ పరిస్థితులను గురించి రాజప్రతినిధియైన డఫ్రిన్ గారితో ముచ్చటించి దేశములోని కష్టసుఖములను గురించి అధికారులకు చెప్పుకొని ఆలన పాలనలు పొందు మార్గములను గురించి ఆయనతో ఆలోచించుటలోను కుశాగ్రబుద్ధియైన రాజప్రతినిధి దీని మంచిచెడ్డలను గమనించి హ్యూమ్‌గారిని కాంగ్రెస్ స్థాపనకు ప్రోత్సహించుటలోను ఆశ్చర్యమేమున్నది?

అప్పటికి కాంగ్రెసు మహాసభానిర్మాణమునకు కాలము పరిపక్వమైయుండెను. భారతదేశములో కర్షక విప్లవము వచ్చియుండినయెడల ఆనాటి విద్యాధికులందరు సానుభూతి చూపి దానికి చేయూతనిచ్చువారే. అందుకు బదులుగా ఈ విద్యాధికుల మనోభావములను ప్రకటించుటకు [illegible]

అప్పుడు తలయెత్తుచున్న క్లిష్టపరిస్థితులను గురించి హ్యూమ్‌గారెంత చెప్పినను అధికారవర్గమువారు తగిన సానుభూతిగాని ఉత్సాహముగాని చూపలేదు. తన దేశీయులు తమంతటతాము భారతదేశమునకే యుపకారమును చేయరని హ్యూమ్‌గారెరుగుదురు. అయితే భారతీయులు తమదేశముకోసము ఈషణ్మాత్రమైనను కృషిచేయకపోయినచో ఇంగ్లీషువారు ఏమిచేయగలుగుదురు? ఈ భావమును హ్యూమ్‌గారు కలకత్తా విశ్వవిద్యాలయ పట్టభద్రులకు చెప్పి 'తనవంటి అన్యదేశీయులు భారతదేశమును భారతీయులను ఎంతగా ప్రేమించినప్పటికిని తమ అనుభవమును శక్తిని, విజ్ఞానమును అర్పించినప్పటికిని లాభములేదు. నిజమైన కృషి ఈ దేశీయులు తమంతటతాము చేయవలెను' అని తన యుద్దేశ్యమును స్పష్టీకరించినారు.

(మా. వెడ్డర్బర్ను గారు రచించిన అలెన్ అక్టేవియన్ హ్యూమ్ జీవితచరిత్ర,)

ఆ సంవత్సరాంతమునకు కొద్దిరోజులకు ముందు హ్యూమ్‌గారు ఇంగ్లాండుకు వెళ్లి భారతదేశ క్షేమలాభములను గురించి తాను చేయదలచిన గొప్ప కృషికి సహాయము చేయగల పార్లమెంటుసభ్యులను ఇతర ఆంగ్లేయ ప్రముఖులను కలిసికొని ప్రచారము చేసినాడు. భారతదేశమునకు సంబంధించిన సరియైన వృత్తాంతములను ఇంగ్లీషు వార్తాపత్రికల కందచేయగలందులకు తగు ప్రతినిధుల నేర్పాటుచేసినాడు* ఆయన భారతదేశమునకు తిరిగివచ్చినప్పటికి ఇక్కడ అఖిల భారత జాతీయ మహాసభను స్థాపించు సన్నాహముల నెవ్వరును చేయలేదు. దేశములోని వివిధప్రాంతముల దేశనాయకులు రాజకీయ సంఘములు వేరువేరు జాతీయమహాసభలను సమావేశపరచు నుద్దేశ్యముతో నుండిరే గాని అందరును కలిసి ఒక కేంద్ర జాతీయసభ నేర్పాటు చేసుకొను ప్రయత్నము చేయలేదు. బొంబాయి నాయకులు చేయుచున్న ప్రయత్నములు తెలియనందువల్ల కలకత్తాలో సురేంద్రనాథ బెనర్జీగారు ఇండియన్ అసోసియేషను వారి ఆధ్వర్యమున రెండవ జాతీయ కాన్ఫరెన్సును 1885 లో జరుపుటకు నిశ్చయించియుండుటయే యిందుకు సాక్షి.

అఖిలభారత జాతీయసమితి (Indian National Union) యొక్క జాతీయ సమావేశము 1885 సం॥ డిశం నెల 25 తే మొదలు 31 తే వరకు పూనాలో సమావేశము అగునని 1885 మార్చి నెలలోనే ఒక సర్క్యులరు జారీచేయబడెను. ఆ మహాసభ దేశములోని అన్ని ప్రాంతములనుండియు వచ్చి ఇంగ్లీషు బాగావచ్చిన రాజకీయ నాయకులు ప్రతినిధులుగా గలిగియుండవలెననియు (1) వివిధ ప్రాంతములలో జాతీయాభివృద్ధికొరకు చేయబడు ప్రయత్నములన్నిటిని పరస్పరముగా తెలిసికొనుటకు

(2) రాబోవు సంవత్సరమున జరుపవలసిన రాజకీయచర్యలను గురించి ఆలోచించి నిర్ణయించుటకును ఈమహాసభ యుద్దేశింపబడినదనియు ఈమహాసభ సమావేశము దేశీయ(నేతల) పార్లమెంటుకు బీజముగానుండగలదనియు ఈసమావేశము సక్రమముగా జరుపబడినయెడల కొద్ది సంవత్సరములలోనే భారతదేశము ఏవిధమైన ప్రజాప్రాతినిధ్య సంస్థలను పొందుటకర్హత లేదను వాదనకు తిరుగులేని జవాబుగానుండగలదనియు మరల ఈసభ సమావేశము పూనాలోనే జరుపవలసినది లేదా బ్రిటిష్ ఇండియన్ అసోసియేషను అవలంబించిన పద్ధతిననుసరించి ముఖ్యమైన ఇతర కేంద్రములలో జరుపవలసినదీ ఈ మొదటి (కాన్ఫరెన్సు) సభవారే నిర్ణయింతురనియు ఆ సర్క్యులరులో వివరింపబడెను.

పూనానగరము చాలాకాలమునుండి రాజకీయోద్యమమునకు కేంద్రముగా నున్నది. అక్కడి సార్వజనిక సభకు సంబంధించిన విష్ణుకృష్ణచిప్లూంకరుగారును తదితరులును ఈ జాతీయ సభాసమావేశమునకు ఆహ్వానసంఘముగా నుండుట కంగీకరించిరి. అయితే కాంగ్రెసు సభ ఇక కొద్దిరోజులలో జరుగుననగా పూనాలో కలరా వచ్చినది. ఈ విషయమై అధికారులు కొన్ని తాకీదులు జారీచేయుచు ఆ తాకీదులలో ఈ జాతీయసభాసమావేశమును "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" అని వ్యవహరింపసాగినారు. ఇదే దానికి స్థిరనామకరణమైనది. ఈఅఖిలభారతజాతీయ కాంగ్రెస్ మహాసభ పూనాలో జరుగుటకు బదులు బొంబాయిలో జరుపుటకు నిశ్చయించబడినది. బొంబాయి రాజధాని అసోసియేషనువారును 'గోకుల్ దాసు తేజపాల్' సంస్కృత కళాశాల భోజనవసతి ధర్మకర్తలును ఈ కాంగ్రెస్ సమావేశమునకు తగిన సహాయము చేయుటవల్ల 1885 డిశంబరు 27 వ తేదినాటికి సర్వమున సిద్ధమై సభకొరకు ప్రతినిధులు రాసాగిరి. ఆ సభకు డబ్లియు. సి. బొనర్జీ గారిని [illegible]

పాటు రాకుండునట్లు సకల విషయములైన ప్రయత్నములను హ్యూమ్‌గారు చేసిరి. హ్యూమ్‌గారికిను ఉద్యోగములో నుండగనే భారతదేశములోని గ్రామములందు తీవ్రమైన అసంతృప్తి అశాంతి ప్రబలియున్నట్లును కొన్ని చోట్ల కుట్రలు రహస్యసంఘములు కూడా ఏర్పడియున్నట్లును రహస్య పోలీసుశాఖవారి నివేదికలవల్ల తెలియవచ్చినది. రాజప్రతినిధియైన లిట్టను యొక్క నిరంకుశ పరిపాలనము చివరకాలమున భారతదేశములోని చాలా ప్రాంతముల వ్యవసాయజనము చాలా యిక్కట్టులుపడి ఒక కర్షక విప్లవముజరుగు పరిస్థితి ఏర్పడియుండెను. బొంబయి రాజధానిలో అల్లరులు ప్రారంభమైనవి. కాంగ్రెసు మహాసభ స్థాపించబడిన సంవత్సరమునకు పూర్వము కొన్ని సంవత్సరములిట్లు భారతదేశ పరిస్థితులు చాలా క్లిష్టముగాను భయానకముగాను ఉండెను. అయితే 1857 లోవలెనే ఇప్పుడు కూడా ఈ పరిస్థితులను తెల్లని ఇంగ్లీషు అధికారులు గమనించలేదు హ్యూమ్‌గారు మాత్రము బాగా గ్రహించినారు. దీనినిగురించి భారత కేంద్రప్రభుత్వమువారితో చెప్పినప్పటికి వారు ప్రజల బాధలను తీర్చువారు కారని ఆయనకు తెలియును, ఏలనగా అధికారవర్గమువారు కేవలము తమ అధికారబలమును చూచుకొని ధైర్యముగా నందురే గాని ప్రజాభిప్రాయమును గమనించి దానికనుగుణముగా వర్తింపరు. హ్యూమ్‌గారీ పరిస్థితులను గురించి రాజప్రతినిధియైన డఫ్రిన్ గారితో ముచ్చటించి దేశములోని కష్టసుఖములను గురించి అధికారులకు చెప్పుకొని ఆలన పాలనలు పొందు మార్గములను గురించి ఆయనతో ఆలోచించుటలోను కుశాగ్రబుద్ధియైన రాజప్రతినిధి దీని మంచి చెడ్డలను గమనించి హ్యూమ్‌గారిని కాంగ్రెస్ స్థాపనకు ప్రోత్సహించుటలోను ఆశ్చర్యమేమున్నది?

అప్పటికి కాంగ్రెసు మహాసభానిర్మాణమునకు కాలము పరిపక్వమైయుండెను. భారతదేశములో కర్షక విప్లవము వచ్చియుండినయెడల ఆనాటి విద్యావంతులందరును సానుభూతి చూపి దానికి చేయూతనిచ్చేవారే. అందుకుబదులుగా ఈ విద్యాధికుల మనోభావములను ప్రకటించగల ఉపన్యాసవేదిక నొకదానిని సృష్టించుట మూలముగా కాంగ్రెసు ఉద్యమము విప్లవమార్గమును అరికట్టి ఆశయములను సక్రమాందోళన పద్ధతికి మరల్చినది.

ఎంతగా ప్రేమించినప్పటికిని తమ అనుభవమును కైకొని, విజ్ఞానమును అర్పించినప్పటికిని లాభములేదు. నిజమైన కృషి ఈ దేశీయులు తమంతటతాము చేయవలెను' అని తన యుద్దేశ్యమును స్పష్టీకరించినారు.

(మా. వెడ్డర్బరనుగారు రచించిన అలన్ ఆక్టేవియస్ హ్యూమ్ జీవితచరిత్ర,)

ఆ సంవత్సరాంతమునకు కొద్దిరోజులకు ముందు హ్యూమ్‌గారు ఇంగ్లాండునకు వెళ్లి భారతదేశ క్షేమలాభములను గురించి తాను చేయదలచిన గొప్ప కృషికి సహాయము చేయగల పార్లమెంటుసభ్యులను ఇతర ఆంగ్లేయ ప్రముఖులను కలిసికొని ప్రచారము చేసినాడు. భారతదేశమునకు సంబంధించిన సరియైన వృత్తాంతములను ఇంగ్లీషు వార్తాపత్రికల కందచేయగలందులకు తగు ప్రతినిధుల నేర్పాటుచేసినాడు* ఆయన భారతదేశమునకు తిరిగివచ్చినప్పటికింకను ఇక్కడ అఖిల భారత జాతీయ మహాసభను స్థాపించు సన్నాహముల నెన్నగను చేసినారు. దేశములోని వివిధప్రాంతముల దేశనాయకులు రాజకీయ సంఘములు వేరువేరు జాతీయమహాసభలను సమావేశపరచు నుద్దేశ్యముతో నుండిరే గాని అందరను కలిసి ఒక కేంద్ర జాతీయసభ నేర్పాటు

[illegible] దేశమునందలి అన్ని ప్రాంతములనుండి [illegible] ఇంగ్లీషు [illegible] రాజకీయ ప్రతినిధులు [illegible] యుండవలెననియు (1) వివిధ ప్రాంతములలో జాతీయ [illegible] చేయబడు ప్రయత్నములన్నిటిని పరస్పరముగా తెలిసికొనుటకు

(2) రాబోవు సంవత్సరమున జరుపవలసిన రాజకీయచర్యలను గురించి ఆలోచించి నిర్ణయించుటకును ఈమహాసభ యుద్దేశింపబడినదనియు ఈమహాసభ సమావేశము దేశీయ(నేతల) పార్లమెంటుకు బీజముగానుండగలదనియు ఈసమావేశము సక్రమముగా జరుపబడినయెడల కొద్ది సంవత్సరములలోనే భారతదేశము ఏవిధమైన ప్రజాప్రాతినిధ్య సంస్థలను పొందుటకర్హత లేదనువాదనకు తిరుగులేని జవాబుగానుండగలదనియు మరల ఈసభ సమావేశము పూనాలోనే జరుపవలసినది లేదా బ్రిటిష్ ఇండియన్ అసోసియేషను అవలంబించిన పద్ధతిననుసరించి ముఖ్యమైన ఇతర కేంద్రములలో జరుపవలసినదీ ఈ మొదటి (కాన్ఫరెన్సు) సభవారే నిర్ణయింతురనియు ఆ సర్క్యులరులో వివరింపబడెను.

పూనానగరము చాలాకాలమునుండి రాజకీయోద్యమమునకు కేంద్రముగా నున్నది. అక్కడి సార్వజనిక సభకు సంబంధించిన విష్ణుకృష్ణచిప్లుంకరుగారును తదితరులును ఈ జాతీయ సభాసమావేశమునకు ఆహ్వానసంఘముగా నుండుట కంగీకరించిరి. అయితే కాంగ్రెసు సభ ఇక కొద్దిరోజులలో జరుగుననగా పూనాలో కలరా వచ్చినది. ఈ విషయమై అధికారులు కొన్ని తాకీదులు జారీచేయుచు ఆ తాకీదులలో ఈ జాతీయసభాసమావేశమును "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" అని వ్యవహరింపసాగినారు. ఇదే దానికి స్థిరనామకరణమైనది. ఈ అఖిలభారతజాతీయ కాంగ్రెస్ మహాసభ పూనాలో జరుగుటకు బదులు బొంబాయిలో జరుపుటకు నిశ్చయించబడినది. బొంబాయి రాజధాని అసోసియేషనువారును 'గోకుల్ దాసు తేజపాల్' సంస్కృత కళాశాల భోజనవసతి ధర్మకర్తలును ఈ కాంగ్రెస్ సమావేశమునకు తగిన సహాయము చేయుటవల్ల 1885 డిసెంబరు 27 వ తేదినాటికి సర్వమును సిద్ధమై సభకొరకు ప్రతినిధులు రాసాగినారు. ఆ సభకు డబ్లియు. సి. బొనర్జీగారిని అగ్రాసనాధిపతిగా నుండునట్లు హ్యూమ్‌గారు ప్రతిపాదింపగా కాశీనాథ త్ర్యంబక నాథ తెలాంగుగారును, జి. సుబ్రహ్మణ్యయ్యరుగారును బలపరిచినారు. అంతట మొదటి కాంగ్రెస్ మహాసభ సమావేశమైనది.